Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 155 | గురువారం 20 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

IRS PUBLICATIONS
irspublications12@gmail.com









# సేవో పరమో ధర్మః



## ◆ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ◆

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 19, సూర్య వాస్తవం:**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ లోని పుట్టపర్తిలో నిర్వహిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మ శతాబ్ది మహెూత్సవాలలో పాల్గొన్నారు , ఈ సందర్భంగా జయంతి వేడుకలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రారంభంలో "సాయిరామ్" అంటూ తన మాటలు మొదలుపెట్టిన ఆయన, పుట్టపర్తి పవిత్ర భూమిలో ఉండటం తనకు ఆధ్యాత్మిక, భావోద్వేగ అనుభూతి అని భావోద్వేగంగా తెలిపారు. కొద్దిసేపటి క్రితం భగవాన్ బాబా మహాసమాధి వద్ద పుష్పాంజలి సమర్పించే అవకాశం లభించడం తనకు మహాదైవిక అనుభవంగా పేర్కొన్నారు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ."సత్యసాయి బాబా శతజయంతి ఈ తరానికి ఒక వేడుక మాత్రమే కాదు ఒక దైవ ఆశీర్వాదం. ఆయన భౌతికంగా మనతో లేరన్న విషయం నిజమే కానీ ఆయన ప్రేమ, ఆయన బోధనలు, ఆయన సేవాస్ఫూర్తి నేటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని నడిపిస్తున్నాయన్నారు,ప్రపంచంలోని 140కు పైగా దేశాల్లో లక్షలాదిమంది సత్యసాయి బాబా బోధనల ప్రకారం జీవన దిశను మార్చుకుని ముందుకు సాగుతున్నారని ఆయన గుర్తుచేశారు, వసుధైవ కుటుంబకం" జీవించిన ప్రత్యక్ష రూపం సత్యసాయి బాబా అన్నారు. సత్యసాయి బాబా జీవితం వసుధైవ కుటుంబకం భావానికి నిలువెత్తు ఉదాహరణ అని ప్రధాన మంత్రి అన్నారు. అందుకే ఈ శతజయంతి సంవత్సరం ప్రపంచ ప్రేమ, శాంతి, సేవల పర్వదినంగా మారిందని పేర్కొన్నారు. శతజయంతి సందర్భంగా భారత ప్రభుత్వం రు.100 జ్ఞాపిక నాణెం మరియు పోస్టల్ స్టాంపులు విడుదల చేయడం తమ ప్రభుత్వానికి ఒక గౌరవంగా పేర్కొన్నారు. భారతీయ నాగరికతకు సేవే మూల సూత్రం అన్నారు. భారతీయ నాగరికత యొక్క కేంద్ర విలువ సేవ. భక్తి, జ్ఞాన, కర్మ ఏ మార్గంలో నడిచినా చివరకు చేరేది సేవలోకే. సేవో పరమో ధర్మః, అదే భారతీయ సంస్కృతి శతాబ్దాల మార్పుల మధ్య నిలిచిన బలమైన పునాది. సత్యసాయి బాబా సేవను మానవ జీవిత హృదయంలో ఉంచిన మహనీయుడు అని పేర్కొన్నారు, "లవ్ ఆల్ సర్వ్ ఆల్ " అనే బాబా మాటలు ప్రేమను సేవగా మార్చే ఆధ్యాత్మిక సందేశం

- మిగతా 2లో..



## నేడు తిరుమలకు రాష్ట్రపతి రాక

**తిరుపతి, నవంబరు 19, సూర్య వాస్తవం:** శ్రీవారి దర్శనార్థం రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గురువారం తిరుమల రానున్నారు. రేణిగుంట విమానాశ్రయం వద్ద ఆమెకు స్వాగతం పలికేందుకు గవర్నర్ రావాల్సి ఉన్నా.. చివర్లో ఆయన రద్దయింది. దీంతో హెూంమంత్రి వంగలపూడి అనిత, కలెక్టర్ వెంకటేశ్వర్ తదితరులు.. పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ అధికారులు స్వాగతం పలకనున్నారు. ఒడిశా నుంచి రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో గురువారం సాయంత్రం 4గంటలకు రేణిగుంటకు చేరుకుంటారు. రోడ్డు మార్గాన 4.30గంటలకు తిరుచానూరుకు వచ్చి పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. 5.20 గంటలకు బయలుదేరి తిరుమలకు వెళ్లి పద్మావతి అతిథి గృహంలో బస చేస్తారు. శుక్రవారం ఉదయం 9.20గంటలకు వరాహస్వామిని. ఆ తర్వాత శ్రీవారి ఆలయానికి చేరుకుని మూలమూర్తిని దర్శించుకుంటారు. 11 గంటలకు

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రత్యక్ష దైవం

❖ ప్రేమ, సేవ, శాంతి, సౌభాగ్యం మార్గాన్ని చూపించిన మహానుభావుడు
❖ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 19, సూర్య వాస్తవం:**
భగవాన్ శ్రీ సత్య సాయిబాబా మన అందరికీ దైవ స్వరూపుడని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా ప్రకటించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నామన్నారు. భగవన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి మంగళవారం సాయంత్రం పుట్టపర్తి కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ బాబా నమ్మింది ఒకటే - మానవ సేవే మాధవ సేవ. అదే ఆయన జీవితం, అదే ఆయన సందేశమని పేర్కొన్నారు.నాస్తికులను కూడా ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించిన సత్యసాయి సమ్మోహన శక్తి ప్రపంచంలో అరుదైనది..

- మిగతా 2లో..




## ఆధ్యాత్మిక తేజస్సున్న మహనీయుడు.. సత్య సాయిబాబా

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 19, సూర్య వాస్తవం:**
భగవాన్ శ్రీ సత్య సాయిబాబా ఆధ్యాత్మిక తేజస్సుకు చిహ్నంగా ఉన్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గోన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి భక్తులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారని ఓ హాలివుడ్ నటుడు ఆయన్ను దర్శించేందుకు ఇక్కడికి రావటం నన్ను ఆశ్చర్యపరిచిందన్నారు. అత్యంత వెనుకబడిన జిల్లాలో పుట్టిన భగవాన్ సత్యసాయి ఆద్యా త్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న వ్యక్తిఈ ప్రాంతంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు బాబా కృషి చేశారు, ప్రధాని మోదీ చేపట్టిన జల్ జీవన్ మిషన్ తరహాలోనే ఆయన ఈ ప్రాంత దాహార్తి తీర్చారని సత్య సాయి బాబా సేవలను కొనియాడారు, జల్ జీవన్ మిషన్ కు అంకురమే ఆయన చేపట్టిన తాగునీటి ప్రాజెక్టుప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ప్రభావితం చేసిన ఆధ్యాత్మిక వేత్త సాయిబాబా అని ఆయన పేర్కొన్నారు.



# నేడు తిరుమలకు రాష్ట్రపతి రాక

(మొదటిపేజీ తరువాయి)
తిరుగు ప్రయాణమవుతారు. మధ్యాహ్నం 12.15 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి హైదరాబాదుకు బయలుదేరతారు.

భారీ భద్రత: విజయవాడలోని ఓ ఇంట్లో మావోయిస్టులను అదుపులోకి తీసుకోవడం వంటి ఘటనలతో రాష్ట్రపతి పర్యటనకు భారీ భద్రత ఏర్పాటు చేశారు. డీఐజీ షిమోషీ నేతృత్వంలో ఎస్పీ సుబ్బరాయుడు, ఐదుగురు అదనపు ఎస్పీలు, 9 మంది డీఎస్పీలు, 50 మంది సీఐలు, 100 మంది ఎస్ఐలు, 300 మంది పోలీసులు, రోడ్డు ఓపనింగ్ పార్టీలు, రోప్ పార్టీలు, బాంబు, డాగ్ స్క్వాడ్‌లు, పారా మిలటరీ దళాలు, రిజర్వు బలగాలు, ఏరియా డామినేషన్ పార్టీలను బందోబస్తు నిమిత్తం నియమించారు. వీరు కాకుండా రాష్ట్రపతి వెంట కమెండో దళాలు ఉంటాయి. కేంద్ర బలగాలూ మొహరించనున్నాయి. ఎయిర్‌పోర్టు నుంచి తిరుమల వరకు పటిష్ఠ బందోబస్తుతో పాటు బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. బుధవారం కూడా కాన్వాయ్ ట్రయల్‌రన్ నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వీ మురళీకృష్ణ భద్రతా ఏర్పాట్లపై ఆలయం వద్ద చర్చించారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రత్యక్ష దైవం

(మొదటిపేజీ తరువాయి)
వందలాది దేశాల నుంచి వచ్చిన భక్తులందరికీ ఆయన దివ్య అనుగ్రహం లభించిందన్నారు. పేద నుండి అగ్రకులాలదాకా, సామాన్యుల నుండి ప్రపంచ నాయకులదాకాఅందరి బాధలు వినడం, పరిష్కార మార్గం చూపడం ఆయన ధర్మమైంది. సత్యసాయి సంస్థల ద్వారా అందుతున్న సేవలు ప్రపంచంలో ఏ సంస్థలతో పోలిస్తే ప్రత్యేకమై, విశిష్టమై ఉంటాయని అన్నారు. 102 విద్యాసంస్థలు - 60,000 మంది విద్యార్థులకు ఉచిత, విలువల ఆధారిత విద్యను అందిచడం.. 2 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, 2 జనరల్ హాస్పిటల్స్, 2 మొబైల్ హాస్పిటల్స్ - రోజుకు 3,000 మందికి పైగా రోగులకు ఉచిత వైద్యం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు.త్రాగునీటి కోసం 550 కోట్లు ఖర్చుచేసి ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 1600 గ్రామాలకు నీటి సరఫరా - 30 లక్షల మందికి ప్రయోజనం ఉందన్నారు.140 దేశాల్లో 2000 కేంద్రాల ద్వారా సేవలు- 7.5 లక్షల సత్యసాయి సేవాదళ్ సభ్యులు వున్నారన్నారు. చెన్నైలో తాగునీటికి మరియు మోడరనైజేషన్ స్కీంకు 250 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని పేర్కొన్నారు.బాబా ప్రజాసేవలో చూపిన వేగం, ఆయన సంకల్ప శక్తి, ఆయన కరుణామూర్తి స్వభావం ప్రపంచానికి ఆదర్శం. పేదల కోసం, నీటి కోసం, ఆరోగ్య కోసం, విద్య కోసం చేసిన సేవలకు ఎటువంటి సాటిలేదు. ఈ శతజయంతి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం భగవాన్ సత్యసాయి బాబాకు గౌరవార్ధంగా ప్రత్యేక రు.100 నాణెం మరియు పోస్టల్ స్టాంపులను విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉందని.... ఇందుకు గాను ద రాష్ట్రం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ మహోత్సవానికి స్వయంగా హాజరై ఆశీస్సులు పొందడం, బాబాతో ఆయనకు ఉన్న ఆత్మీయ బంధాన్ని వెల్లడిస్తోందని, ఆయన పాల్గొనడం సత్యసాయి సిద్ధాంతానికి, సేవా కార్యక్రమాలకు మరింత శక్తి నింపిందన్నారు.మనందరం కలిసి బాబా బోధించిన ప్రేమ, సేవ, ధర్మం, శాంతి సిద్ధాంతాలను మరింత విస్తరింపచేయాలనీ. సత్యసాయి ట్రస్ట్, సేవాదళ్, భక్తులు అందరూ కలిసి భవిష్యత్ తరాలకు ఆయన మార్గాన్ని చేరవేయాలని పేర్కొన్నారు. ఈ పవిత్ర సందర్భంలో నేను భగవాన్ శ్రీసత్యసాయి బాబాను ప్రార్థిస్తున్నానని అభిప్రాయపడ్డారు. చివరగా ముఖ్యంగా నా పట్ల మరియు గౌరవప్రదమైన ప్రధాని నరేంద్ర మోదీ పట్ల, ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేసే శక్తి ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



# సేవో పరమో ధర్మః



(మొదటిపేజీ తరువాయి)
**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 19, సూర్యవాస్తవం:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ లోని పుట్టపర్తిలో నిర్వహిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మ శతాబ్ది మహోత్సవాలలో పాల్గొన్నారు , ఈ సందర్భంగా జయంతి వేడుకలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రారంభంలో "సాయిరామ్" అంటూ తన మాటలు మొదలుపెట్టిన ఆయన, పుట్టపర్తి పవిత్ర భూమిలో ఉండటం తనకు ఆధ్యాత్మిక, భావోద్వేగ అనుభూతి అని భావోద్వేగంగా తెలిపారు. కొద్దిసేపటి క్రితం భగవాన్ బాబా మహాసమాధి వద్ద పుష్పాంజలి సమర్పించే అవకాశం లభించడం తనకు మహాదైవిక అనుభవంగా పేర్కొన్నారు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ."సత్యసాయి బాబా శతజయంతి ఈ తరానికి ఒక వేడుక మాత్రమే కాదు ఒక దైవ ఆశీర్వాదం. ఆయన భౌతికంగా మనతో లేరన్న విషయం నిజమే కానీ ఆయన ప్రేమ, ఆయన బోధనలు, ఆయన సేవాస్ఫూర్తి నేటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని నడిపిస్తున్నా యన్నారు,ప్రపంచంలోని 140కు పైగా దేశాల్లో లక్షలాదిమంది సత్యసాయి బాబా బోధనల ప్రకారం జీవన దిశను మార్చుకుని ముందుకు సాగుతున్నారని ఆయన గుర్తుచేశారు, వసుధైవ కుటుంబకం" జీవించిన ప్రత్యక్ష రూపం సత్యసాయి బాబా అన్నారు. సత్యసాయి బాబా జీవితం వసుధైవ కుటుంబకం భావానికి నిలువెత్తు ఉదాహరణ అని ప్రధాన మంత్రి అన్నారు. అందుకే ఈ శతజయంతి సంవత్సరం ప్రపంచ ప్రేమ, శాంతి, సేవల పర్వదినంగా మారిందని పేర్కొన్నారు. శతజయంతి సందర్భంగా భారత ప్రభుత్వం రు.100 జ్ఞాపిక నాణెం మరియు పోస్టల్ స్టాంపులు విడుదల చేయడం తమ ప్రభుత్వానికి ఒక గౌరవంగా పేర్కొన్నారు. భారతీయ నాగరికతకు సేవే మూల సూత్రం అన్నారు. భారతీయ నాగరికత యొక్క కేంద్ర విలువ సేవ. భక్తి, జ్ఞాన, కర్మ ఏ మార్గంలో నడిచినా చివరకు చేరేది సేవలోకే. సేవో పరమో ధర్మః, అదే భారతీయ సంస్కృతి శతాబ్దాల మార్పుల మధ్య నిలిచిన బలమైన పునాది. సత్యసాయి బాబా సేవను మానవ జీవిత హృదయంలో ఉంచిన మహనీయుడు అని పేర్కొన్నారు, "లవ్ ఆల్ సర్వ్ ఆల్ " అనే బాబా మాటలు ప్రేమను సేవగా మార్చే ఆధ్యాత్మిక సందేశం అని ఆయన అన్నారు. విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో బాబా సంస్థలు చేసిన సేవలు ఆధ్యాత్మిక సేవ అన్నవి వేర్వేరు కాదని నిరూపించాయని పేర్కొన్నారు.సత్యసాయి బాబా బోధనలుగ్రంథాల్లో మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో కూడా ఉన్నాయన్నారు,బాబా బోధనలు పుస్తకాలలో గానీ, ఆశ్రమ గోడలలో గానీ మరుగునపడలేదన్నారు, పట్టణాల నుంచి గిరిజన ప్రాంతాల దాకా ఆయన విద్య, ఆరోగ్య, సేవా కార్యక్రమాలు కోట్ల మందిని స్పృశిస్తున్నాయి." "మానవ సేవే మాధవ సేవ" సత్యసాయి భక్తుల అత్యున్నత ఆచరణ సిద్ధాంతమని పేర్కొన్నారు.

### సేవ స్ఫూర్తి గుజరాత్ భూకంపం ఉదాహరణ

గుజరాత్ భూకంప సమయంలో సత్యసాయి సేవాదళ్ అప్రతిహత సేవలు అందించడం ప్రత్యేకంగా గుర్తుచేశారు, ప్రధాన మంత్రి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్న మహత్తర సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. రాయలసీమకు తాగునీరు అందించేందుకు 3,000 కి.మీ పైప్‌లైన్ వేసిన విషయం ఒడిశాలో వరద బాధితులకు 1,000 ఇండ్లు నిర్మాణంబిల్లింగ్ కౌంటర్ లేని ఆసుపత్రులు ౧ పూర్తిగా ఉచిత వైద్యం, 20,000 సుకన్య సమృద్ధి యోజన ఖాతాల ప్రారంభం, దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 4 కోట్లు ఖాతాలు, 3.25 లక్షల కోట్లు జమ చేయబడినట్లుగా వివరించారు.

### గోదానం కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన మంత్రి..

ఆంధ్రప్రదేశ్‌లో 100 ఆవులను పేద రైతులకు దానం చేసే కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. భారత సంప్రదాయంలో ఆవు జీవన, సంపద, దయకు చిహ్నమని చెప్పారు. గిర్ గోవు సంరక్షణలో వరణాసి, బ్రెజిల్, రువాండా దేశాల్లో జరిగిన ముందడుగులను కూడా ప్రధాన మంత్రి వివరించారు.

వోకల్ ఫర్ లోకల్ - వికసిత్ భారత్ కు మార్గదర్శక సూత్రం..

దేశం ప్రస్తుతం "కర్తవ్య కాల్" లో ఉన్నదని, వికసిత్ భారత్ నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం అత్యవసరం అని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ శతజయంతి సంవత్సరంలో వోకల్ ఫర్ లోకల్ ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు.

### ప్రధాన మంత్రితో పాటు పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి కిన్నిగోల రాజమోహన్ నాయుడు, కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి భూపతి రాజు, శ్రీనివాస వర్మ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, సచిన్ టెండూల్కర్, ఐశ్వర్య రాయ్,తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

### పర్యటన నేపథ్యం..

ప్రధాన మంత్రి పుట్టపర్తిలోని భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధి వద్ద నివాళులు అర్పించారు. సత్యసాయి శతజయంతి సందర్భంలో జ్ఞాపిక నాణెం మరియు పోస్టల్ స్టాంపులు విడుదల చేశారు. ప్రపంచ ప్రేమ, శాంతి, సేవలకు మార్గదర్శకుడైన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు ప్రధాన మంత్రి సందేశం దేశాన్ని సేవ పథంలో మరింత శక్తివంతం చేసిందనీ వెల్లడించారు.

# జీవితాన్నే పాఠంగా నేర్పిన సత్య సాయిబాబా...

## - ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్

పుట్టపర్తి- సూర్యవాస్తవం: భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జీవితాన్ని పాఠంగా నేర్పారని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు, శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ భగవాన్ శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనటం నా ఆదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రశాంతి నిలయం ప్రశాంతతకు నిలయమని, లవ్ ఆల్ సర్వ్ ఆల్ అని సేవే కులం, సమానత్వమే మన మతం గా శ్రీసత్యసాయి బోధించారని పేర్కొన్నారు. జీవితాన్నే పాఠంగా నేర్పిన భగవాన్ సత్యసాయిబాబా బోధనలను మనమంతా ఆచరించాలని అన్నారు. ఆధ్యాత్మికతకు గ్లోబల్ బీకాన్ గా పుట్టపర్తి ఎదిగిందనివిద్య, వైద్యం అందరికీ అందించేలా సేవా మార్గాన్ని విశ్వవ్యాప్తం చేశారని వివరించారు. సురక్షితమైన తాగునీటి ప్రాజెక్టును చేపట్టి దాహార్తిని తీర్చిన మహనీయుడు సత్యసాయిబాబా అని పేర్కొన్నారు. పేదలకు ప్రేమతో సాయం అందించాలని బాబా చెప్పిన సూక్తే నాకు ఆదర్శమని అందుకేవిద్య సంస్కరణల ద్వారా విద్యార్థుల్ని యువతను తీర్చిదిద్దేందుకు మేం ప్రయత్నిస్తున్నా మన్నారు.



# సత్యసాయి పోస్టల్ స్టాంప్ విడుదల

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, నవంబర్ 19, సూర్యవాస్తవం:** శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులు మీదుగా సత్య సాయి బాబా ప్రతి తో రూపొందించిన కుమా మరేటివ్, స్టాంపులు నాలుగు,ఫస్ట్ డే కవర్ ను నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ స్టాంపు రూపొందించి, విడుదల చేయ డానికి నాకు నాకు ఎంతో సంతోషంగా ఉందని ప్రధాని వ్యాఖ్యానిం చారు. అంతేకాక శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పది సంవత్సరాల లోపు 20, వేలమంది విద్యార్థులకు పోస్ట్ ఆఫీస్ లో ఖాతాలు తెరవడానికి ,50 లక్షల రూపాయలు శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ అందజేస్తుందని ఇదే తరహాలో మరింత ప్రోత్సాహాన్ని అందించడానికి ముందుకు రావడం ఎంతో ఆనందించ తగ్గ విషయమని ప్రధాని అభినందించారు.



# పుట్టపర్తిలో ప్రధాన మంత్రికి ఘన స్వాగతం

- ప్రశాంతి నిలయములో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సమాధి వద్ద ప్రధాని నివాళులు
- సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వహించిన గోదానంలో పాల్గొన్న ప్రధాన మంత్రి



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 19:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఉదయం పుట్టపర్తికి చేరుకున్నారు. "సాయిరాం" ధ్వనులతో మార్మోగిన ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రధాన మంత్రికి భక్తులు అత్యంత హృదయపూర్వక స్వాగతం పలికారు. ప్రధాన మంత్రి ప్రశాంతి నిలయం సాయి కుల్వంత్ హాల్‌లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఓంకార హాల్‌లో దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ఈ పవిత్ర స్థలాల్లో ఉండడం అంటే భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అపారమైన కరుణను, మానవాళి శ్రేయస్సు కోసం ఆయన జీవితాన్ని అంకితం చేసిన మహత్తును మరోసారి స్మరించుకోవడం. ఆయన నిస్వార్థ సేవ సందేశం ఈ దేశానికే కాక ప్రపంచం నలుమూల ఉన్న కోట్లాది మందిని నిరంతరం ప్రేరేపిస్తోందని పేర్కొన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్వహించిన 'గోదాన కార్యక్రమంలో' పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆవులను ౦ ముఖ్యంగా గిర్ ఆవులను ౦ అందజేశారు. జంతు సంక్షేమం కోసం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రధాన మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ సత్యసాయి బాబా చూపిన సేవామార్గాన్ని అనుసరిస్తూ, మనం సమాజ శ్రేయస్సుకోసం నిరంతరం పనిచేయాలన్నారు. సాయిరాం నాదాల మధ్య ప్రధానమంత్రి పుట్టపర్తికి చేరుకున్నాను. భక్తుల నుంచి లభించిన ఈ స్నేహపూర్వక స్వాగతం హృదయాన్ని హత్తుకుందన్నారు. ప్రశాంతి నిలయం సాయి కుల్వంత్ హాల్లో భగవాన్ సత్యసాయి బాబా సమాధి వద్ద నివాళులు అర్పించి, ఓంకార హాల్ లో దర్శనం పొందాను.. ఈ పవిత్ర స్థలాలు ఆయన అపార కరుణను, మానవ సేవకు ఆయన చేసిన జీవితాంత ప్రణాళికను గుర్తు చేస్తున్నాయి. ఆయన బోధించిన నిస్వార్థ సేవ భావం ఇప్పటికీ కోట్ల మందిని ప్రేరేపిస్తోందని కొనియాడారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాలలో జంతు సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని నేడు జరుగుతున్న గోదాన కార్యక్రమంలో పాల్గొన్నాను. రైతులకు అందిస్తున్న ఆవుల్లో ఇవి గిర్ ఆవులు. మన సమాజ అభ్యున్నతికి బాబా చూపిన మార్గంలో మనమందరం ముందుకు సాగాలన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల నేపథ్యంలో ప్రధాన మంత్రి పుట్టపర్తి పర్యటన ఆధ్యాత్మికత, సేవా భావం, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిందని శ్రీ సత్య సాయిబాబా ట్రస్టు సభ్యులు అభిప్రాయపడ్డారు.

## సత్య సాయి బాబా ఆధ్యాత్మిక అంశాలు

# నాలో చిరస్థాయిగా నిలిచిపోయాయి


- భారతరత్న క్రికెటర్ సచిన్ టెండూల్కర్




**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం, నవంబర్ 19:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా ఆధ్యాత్మిక అంశాలు నాలో చిరస్థాయిగా నిలిచిపోయాయని భారతరత్న క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అభిప్రాయపడ్డారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవంలో పాల్గొన్న భారత రత్న సచిన్ టెండూల్కర్ బాబా పట్ల తనకున్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని, దివ్యానుభూతులను ఎంతో హృదయ పూర్వకంగా పంచుకున్నారు. ఆయన సందేశం భక్తులను కదిలించేలా, బాబా మహిమను ప్రతీ హృదయంలో మళ్లీ ముద్రించేలాగా నిలిచింది. సత్యసాయి బాబాకు నా ప్రణామాలు. ఆయన నాకు చిన్నతనం నుంచే ఒక దైవసంబంధం లాంటి అనుభూతిని ఇచ్చారు"ని తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ చెప్పారు. నేను ఐదేళ్ల వయసులో ఉండగా ఎక్కడికైనా వెళ్లినా 'ఈ బాలుడు బాల సత్యసాయి బాబాలా ఉన్నాడు' అని అందరూ చెప్పేవారని.. ఆ మాటలు అప్పట్లో వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా, తరువాత బాబాతో ఏర్పడిన అనుబంధం ఆ మాటలకు అర్థం చూపిందన్నారు. 1990 లలో వైట్‌ఫీల్డ్‌లో భగవాన్ సత్యసాయి బాబా దర్శనం పొందిన సందర్భాన్ని సచిన్ ప్రత్యేకంగా గుర్తుచేసుకుంటూ "మనం అడగకపోయినా మన మనసులో ఏముందో, ఏ సందేహం వుందో బాబా ముందుగానే చెప్పేవారన్నారు. ఇది నమ్మశక్యం కాకపోయినా నేను అనుభవించిన సత్యం." శారీరక, మానసిక ఆరోగ్యంపై బాబా ఇచ్చిన బోధనలు తన జీవితాన్ని ప్రభావితం చేశాయని తెలిపారు. 2011 వరల్డ్ కప్‌కు సంబంధించిన తమ జీవితంలో మరచిపోలేని ఘట్టాన్ని ఆయన పంచుకున్నారు. "ఆ వరల్డ్ కప్ సమయంలో అపారమైన అంచనాలు, ఒత్తిడి ఉండేవి. బెంగళూరులో మా క్యాంప్ జరుగుతున్నప్పుడు బాబా ఫోన్ చేసి, ఒక పుస్తకం పంపించానని చెప్పారు. ఆ పుస్తకం నాలో అనూహ్యమైన విశ్వాసాన్ని రగల్చిందని సచిన్ అత్యంత భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. 2011 లో ముంబైలో ఇండియా – శ్రీలంక మధ్య జరిగిన ఫైనల్‌లో భారత జట్టు గెలిచి ట్రోఫీ అందుకున్నప్పుడు అది నా జీవితంలో గోల్డెన్ మూమెంట్. అనుభవం చెప్పింది ౦ ఇది బాబా ఆశీస్సుల వల్లే సాధ్యమైంది. ఆ విజయంతో బాబా తనకు అంతర్గత శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రసాదించారని తెలిపారు. బాబా మన వెంట ఉంటే భయం అనే మాటనే ఉండదు. ఆయనను స్మరించడం ఒక ఆశీర్వాదమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ శతజయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు ఒక గొప్ప సత్కారం, అదృష్టం, ఆధ్యాత్మిక అనుభూతి అని బాబా ఆశీస్సులు ఎప్పుడూ మనతో ఉన్నాయి. మమ్మల్ని నడిపిస్తున్నాయి సచిన్ తెలిపారు.

## కోటి సంతకాల సేకరణలో

# జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి





**గుంతకల్లు – సూర్య వాస్తవం, నవంబర్ 19:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ విభాగం ఆధ్వరంలో గుంతకల్లు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త వై వెంకటరామిరెడ్డి ఆదేశాలు మేరకు కోటి సంతకాల సేకరణ నిర్వహించిన ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి హాజరయ్యారు. మొదటగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల చేసి నివాళులర్పించిన అనంతరం ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరు బీ, ఎంపీపీ విశాలాక్షి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సివి రంగారెడ్డి, పట్టణ కన్వీనర్ క్రషర్ మధుసూదన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రంగనాయకులు, రైతు విభాగం అధ్యక్షులు బాబురావు వివిధ నియోజకవర్గ, మండల అనుబంధ సంఘాల నాయకులు, వైస్ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గుత్తి పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్

# సన్మాన యోజన పథకం ప్రారంభం



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం, నవంబర్ 19:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ రెండవ విడత 5000 రూపాయలు, కేంద్ర ప్రభుత్వము అందిస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం రెండు కలిపి ఈరోజు లబ్ధిదారుల అకౌంట్లో 7000 రూపాయలు జమ చేయడం జరుగుతుంది. ఈ యొక్క అన్నదాన సుఖీభవ రెండవ విడత పురస్కరించుకొని కర్నూల్ జిల్లా పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం , జి ఎర్రగుడి గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ పాల్గొని లాంచనంగా ప్రారంభించడం జరిగినది. ఈ యొక్క రెండో విడత అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి లబ్ధిదారులైనటువంటి రైతులు, జనసేన నాయకులు రాజశేఖర్, క్రాంతి, తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకట రాముడు, వెంకటపతి, ఆలంకొండ నబి, తదితరులు పాల్గొన్నారు.



# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి



**తనకల్లు – సూర్య వాస్తవం, నవంబర్ 19:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మండలానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి బుధవారం తాడేపల్లిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పుష్ప గుచ్చం అందజేశారు. కదిరి నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయనకు వైఎస్ జగన్ సూచించారు. కార్యక్రమంలో కదిరి నియోజక వర్గ సమన్వయ కర్త బీఎస్ మక్బూల్ ఆహమ్మద్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బేస్ బాల్ క్రీడల్లో మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రథమ స్థానం



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, నవంబరు 19:** లక్కిరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన ఓం ప్రసన్న అరవింద్ లు రాష్ట్రస్థాయిలో బేస్ బాల్ క్రీడలో ప్రథమ స్థానం దక్కించు కున్నారని ప్రిన్సిపల్ వరాల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఎంపికై ఈ నెల 15, 16, 17 తేదీలలో రాష్ట్రస్థాయి రైల్వే కోడూరు లో జరిగిన బేస్ బాల్ లో ఓం ప్రసన్న అరవింద ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే డి.చందన కబడ్డీలో రాష్ట్రస్థాయిలో అండర్ 19 లో ఎంపికయ్యారు. వీరికి ప్రశంసా పత్రాలు కప్ అందజేశారు. ఈ కప్పును బుధవారం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ పిడి సోమశేఖర్ నాయక్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర యోగాసన పోటీలకు జడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎంపిక



**లక్కిరెడ్డిపల్లె – సూర్య వాస్తవం, నవంబర్ 19:** మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రీమన్నారాయణ రాష్ట్ర స్థాయి యోగాసనం పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు రమేష్ పిడి వెంకటరమణ తెలిపారు. ప్రకాశం జిల్లా బాపట్లలో 23వ తేదీన జరుగు యోగాసనా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. యోగాసన పోటీలలో అండర్ 19 కింద శ్రీమన్నారాయణ పాల్గొంటారని వారు తెలిపారు.

## చిన్నపిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని ఖచ్చితంగా అందించాలి



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, నవంబర్ 19:** ప్రీస్కూల్లో చదువుతున్న చిన్నపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఖచ్చితంగా అందించాలని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు. బుధవారం పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లు సమయపాలన పాటించి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భవతులకు బాలింతలకు చిన్న పిల్లలకు సకాలంలో అందించాలన్నారు. అలాగే పాలు గుడ్లు, బాలామృతం ఆకుకూరలు గర్భవతులకు ఖచ్చితంగా అందించాలన్నారు. అలాగే ఆరోగ్యకరమైన విషయాలు గర్భవతులకు, బాలింతలకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సుధా అంగన్వాడి కార్యకర్త ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు ప్రతిభ

- చిన్నారులను అభినందించి ఆశీర్వదించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు



**పామిడి – సూర్య వాస్తవం, నవంబర్ 19:** ఈ నెల 14, 15, 16 తేదీల్లో కాకినాడలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన 39వ రాష్ట్రస్థాయి తైక్వాండో క్యోరుగి మరియు పూమ్సే పోటీల్లో స్కూల్ విద్యార్థులు పాల్గొని అద్భుతమైన ప్రదర్శనతో మెరిశారు. మొత్తం 10 పతకాలను గెలుచుకుని కృష్ణవేణి స్కూల్ కీర్తిని ఇనుమడింపజేశారు. **సాధించిన పతకాల వివరాలు: రజత పతకాలు:** 2 కాంస్య పతకాలు : 8 ఎస్కే. షాకీర్, టి.అభిరామ్ సిల్వర్ మెడల్ సాధించగా, తలారి సత్య బ్రూస్‌లీ, తలారి సత్య గౌరవ్ లీ, హెచ్. నవనీత్, వై. గోకుల్ కృష్ణ, వై. చరణ్ తేజ్, బనావత్ ఉమామహేశ్వరి, బి. భవిష్య రెడ్డి, పి.ఆస్పియా ఐమాన్ లు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుత్తి, పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ విద్యార్థులకు మెడల్స్ ను అందజేసి ఆశీర్వదించారు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించే విధంగా చిన్నారులను తీర్చి దిద్దిన కోచ్ తులసిరామ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్. అనురాధ రెడ్డి, ఇంచార్జ్ కె.శశికళ, పిఈటి.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.


## అయ్యప్పస్వామి పడి పూజలో సీడ్స్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



**ఆదోని – సూర్య వాస్తవం, నవంబర్ 19:** ఆదోని పట్టణంలో యువ నాయకులు మారుతి నాయుడు ఆహ్వానం మేరకు... వారి స్వగృహంలో అయ్యప్పస్వామి పడి పూజా కార్యక్రమమునకు హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఈ పూజా కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఉమాపతి నాయుడు, రాష్ట్ర కురువ, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి వెంకటేష్ చౌదరి మరియు అయ్యప్పస్వామి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం






**గాండ్లపెంట – సూర్య వాస్తవం, నవంబర్ 19:** మండల కేంద్రంలోని హై స్కూల్ వద్ద ఉన్న ఎస్ ఆర్ బిల్డింగ్ నందు గురువారం శ్రీ రమాదేవి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తిరుపతి వారిచే ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్పంచులు షేక్ రహమతుల్లా, సీఎన్ఏ సుధాకర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సదా అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

# మైనార్టీలకు అండగా కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం – సూర్య వాస్తవం, నవంబర్ 19:** మైనారిటీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. స్థానిక షాదీ మహల్ కమిటీ చైర్మన్ సర్దార్ బాషా ఆధ్వర్యంలో జరిగిన దువా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలోని 3 మండలాల్లో మైనార్టీలకు కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం కోసం ప్రభుత్వ నిధులు మంజూరు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని చెప్పారు. కుప్పం పట్టణంలోని షాదిమహల్‌కు పునర్వైభవాన్ని తీసుకొస్తామని దీనికోసం కోటి రూపాయల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. గత ఐదేళ్లుగా దీనావస్థకు చేరుకున్న షాది మహల్ కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిధులను మంజూరు చేసిందని తెలిపారు. ముస్లిం సామాజిక వర్గంపై కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని అన్నారు. శిథిలావస్థకు చేరుకున్న షాది మహల్‌ను మరమ్మత్తులు చేసి పునర్ ఉపయోగం లోకి తీసుకురావడానికి ప్రస్తుత షాదిమహల్ కమిటీ పాలక సభ్యుల చొరవతో ప్రయత్నాలు ప్రారంభించడం శుభ పరిణామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ ముస్లిం సామాజిక వర్గం కూటమి ప్రభుత్వానికి ఎప్పుడూ అండగా ఉందని అన్నారు. ప్రజా సంక్షేమం కోరే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కుప్పం నియోజకవర్గ ప్రజల కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ డి సుధీర్, నియోజక వర్గ మైనారిటీ అధ్యక్షుడు జాకీర్, ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, నేతలు సత్యేంద్ర శేఖర్, పి గోపీనాథ్, కుప్పం మున్సిపల్ టీడీపీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ రాజ్కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, ధోనీసేన కన్వీనర్ నరేష్, షాది మహల్ కమిటీ చైర్మన్ సర్దార్ బాషా, పాలక మండలి సభ్యులు, మైనార్టీ నేతలు అన్సర్ బాషా, ముజీబ్, గనీవుల్లా, జాలూ, ఇమాంలు, ముతవల్లీలు, ఆర్ అండ్ బి అధికారులు, డిఈఈ దస్తగిరి, ఏఈలు, కుప్పం నియోజకవర్గ పరిధిలోని 4 మండలాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, నవంబర్ 19:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజిఆర్ఎస్) ద్వారా వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువు లోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా రెవెన్యూ శాఖ అర్జీలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్ సేవలు పారదర్శకంగా అందించాలన్నారు. వీటిపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఫ్లో చార్ట్ ప్రకారం దరఖాస్తుల ప్రక్రియ గ్రామ సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్ల నుంచి ప్రారంభమయ్యేలా మండలాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదే సమయంలో అర్జీదారుడికి సంతృప్తికర పరిష్కారం లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి రెడ్డన్న, ఎం.ఆర్.ఐ రాజేష్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సన్మాన యోజన

- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి
- డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి
- కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వర రావు యాదవ్





**డోన్ – సూర్య వాస్తవం, నవంబర్ 19:** డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలంలో ఎంబాయ్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ రెండవ విడత 5000 రూపాయలు, కేంద్ర ప్రభుత్వము అందిస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం రెండు కలిపి బుధవారం రోజున లబ్ధిదారుల అకౌంట్లో 7000 రూపాయలు జమ చేయడం జరుగుతుంది. ఈ యొక్క అన్నదాన సుఖీభవ రెండవ విడత పురస్కరించుకొని నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలం, ఎంబాయ్ గ్రామంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, డోన్ నియోజకవర్గం శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి మరియు కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వర రావు యాదవ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి పాల్గొని లాంచనంగా ప్రారంభించడం జరిగినది. ఈ యొక్క రెండో విడత అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి లబ్ధిదారులై నటువంటి రైతులు అందరూ పాల్గొని ప్రభుత్వానికి ధన్యవాదాలు తీర్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



## గరీబి హటావో ..దేశ్ బచావో ఇందిరా గాంధీకి ఘన నివాళి

**- పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్**




**రాయచోటి - సూర్య వాస్తవం, నవంబర్ 19:** మనదేశానికి మొట్టమొదటి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ అని, ఈమె అంతే కాదు ఏకైక మహిళ ప్రధాని కూడా ఇందిరా గాంధీనేఅని తరువాత ఇప్పటి వరకు మరో ఏ మహిళ ప్రధానిగా చెయ్యలేదని పీసీసీ జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ అన్నారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాయచోటి పట్టణములోని ఆయన స్వగృహంలో ఇందిరా చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులు సోనియా, రాహుల్, ఖర్గే, ఆమెకు నివాళులు అర్పించారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశపాలలలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రతి ఒక్క వర్గానికి న్యాయం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం పాలన అలా లేదని, పూర్తిగా ప్రజా వ్యతిరేక పాలన సాగుతుందని ఆయన అన్నారు. ఈ దేశంలో అందరికీ న్యాయం జరగాలంటే, ప్రమాదంలో పడిన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే మళ్లీ కాంగ్రెస్ పాలన రావాలని అన్నారు.గరీబీహటావో దేశ్ బచావో లిట్. 'పేదరికాన్ని తొలగించండి, దేశాన్ని రక్షించండి' అనేది ఇందిరా గాంధీ 1971 ఎన్నికల ప్రచారం యొక్క థీమ్, నినాదం దేశంలో మళ్ళీ ఒకసారి వినిపించాలని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఝూన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



**పామిడి - సూర్య వాస్తవం, నవంబర్ 19:** పామిడి పట్టణంలో ఆంగ్లేయులని ధిక్కరించి - అరాచకాలని ఎదురించి పోరాడిన ధీరవనిత ఝూన్సీ రాణి లక్ష్మీ బాయి జయంతి సంధర్బంగా ఆ వీర వనిత పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ భారతీయ జనతా పార్టీ పామిడి తరఫున నివాళి అర్పిస్తు ఈ కార్యక్రమంలో పామిడి బిజెపి మండల అధ్యక్షులు చౌహాన్ అంజినాయక్ మండల ప్రధాన కార్యదర్శి ఎం కె కుమార్ స్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున ఆచారి ట్రెజరర్ సురేంద్ర పుల్ల చౌడయ్య పత్రా శ్రీనివాసులు బాలకొండ వీరాంజనేయులు మల్లికార్జున మలపాల శ్రీనివాసులుల ఎన్సిసి శిక్షకులు రామాంజనేయులు హై స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ విభాగాలలో విద్యార్థులకు పరీక్ష



**కుప్పం - సూర్య వాస్తవం, నవంబర్ 19:** 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కుప్పం శాఖా గ్రంథాలయంలో మంగళ, బుధవారాలలో మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు వివిధ విభాగాలలో వారి ప్రతిభను గుర్తించే పరీక్షను నిర్వహించారు. ఇందులో భాగంగా చిత్రలేఖనం, వ్యాసరచన, చందస్సు, పద గుఃఫన శైలి, రచనా శైలి పోటీలను శాఖా గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు కుప్పం పరిధిలోని ఆర్ పేట ఎన్టీఆర్ కాలనీ, పాతపేట, తంబిగానిపల్లి,తంబిగానిపల్లి కొట్టాలు, వసనాడు, బిరదనపల్లి, జడ్పీ హెచ్ ఎస్ ఉర్దూ, వడ్డీపల్లి, డీకే పల్లి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులను అందజేయనున్నట్లు కుప్పం శాఖా గ్రంథాలయ అధికారిణి సత్యవాణి తెలిపారు.

## జగనన్న కాలనీలో వీధిలైట్లు పైపులైను కొరకు ప్రజల అవస్థలు



**గాండ్లపెంట - సూర్య వాస్తవం, నవంబర్ 19:** గాండ్లపెంట మండలం లోని చిన్నమిట్ట వద్ద ఉన్న జగనన్న కాలనీలో 2022లో పక్కా ఇల్లు 195 మంజూరయ్యాయి. వాటిలో 120 ఇల్లు పూర్తి కాగా 75 ఇల్లు నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ సందర్భంగా జగనన్న కాలనీ ప్రజలు మాట్లాడుతూ వారికి నీటి పైపులైను, వీధిలైట్లు, సిసి రోడ్లు లేక చాలా అవస్థలు పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా వీధిలైట్లు లేక రాత్రిపూట విషసర్పాలు వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. దాదాపు 30 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. నీటి పైపులైన్ లేక బోర్ మీరు వృధా అవుతున్నాయని ప్రజలు తెలిపారు. అదేవిధంగా వీధిలైట్లు ,పైపులైను లేక చాలామంది కుటుంబాలు నివాసం ఉండటం లేదు ఈ సౌకర్యాలు అన్ని ఉంటే అందరూ ఇక్కడ నివాసం ఉంటామని ఈ విషయంపై అధికారులు స్పందించి తమకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు షబానా, ప్రభావతి, సునీత, మోబీనాబీ, రెడ్డమ్మ, కమలమ్మ, బీబీజాన్, లక్ష్మీదేవి, రాధా, నగీన, తులసి కటారుపల్లి సల్మా, అంజనమ్మ, రామాంజులమ్మ మాధవి, దొనికొండ లక్ష్మీదేవి పార్వతి ,అక్కులమ్మ, హబిఉన్నీస, నస్రీన్, వెంకటలక్ష్మి, మున్ని, నాగలక్ష్మి తదితరులు వారి సమస్యలను విన్నవించుకున్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- మహిళల ఆర్థిక స్వావలంబనే సీఎం చంద్రబాబు లక్ష్యం
- మొదటి రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి





**కుప్పం - సూర్య వాస్తవం, నవంబర్ 19:** మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, మహిళలకు అవకాశాలు ఇవ్వాలే కానీ అద్భుతాలు సృష్టిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మహిళలు వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థికంగా బలోపేతం అవడం కోసమే సీఎం చంద్రబాబు డ్వాక్రా స్థాపించారని, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. నాలుగు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా తొలి రోజు మహిళా పారిశ్రామిక వేత్తలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. **ఎలీప్ కృషి అభినందనీయం:** మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన శిక్షణ అందించడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడంలో ఎలీప్ కృషి ఎంతో ఉందని అన్నారు. రమాదేవి ఆమె జట్టు సభ్యులందరూ ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. చంద్రబాబు చేతుల మీదుగా ఎలీప్ ప్రారంభమైందని, ఎలీప్ నా కళ్ల ముందు పుట్టి ఎదిగిందని మహిళా పారిశ్రామిక వేత్తల కోసం కుప్పంలో ఎలీప్ ఏర్పాటు కాబోతోందని, దీని ద్వారా మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారై మరో పదిమందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకుంటారని ఆమె తెలిపారు. మహిళా శక్తి అనేది చాలా గొప్పది. కుప్పం నియోజకవర్గంలో ఎలీప్ సంస్థ బ్రహ్మాండంగా నడుస్తోందని ఎంతోమంది మహిళల జీవితాల్లో ఎలీప్ వెలుగులు నింపిందన్నారు. **డ్వాక్రాతో మహిళల జీవితాల్లో వెలుగులు :** ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళాభివృద్ధి కోసం అనేక పథకాలను తీసుకొచ్చారని మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలనేదే ఆయన ఆశయమని అన్నారు. మహిళా గ్రీన్ పార్క్ మరియు మహిళా శక్తి భవన్ అనేవి రెండు ముఖ్యమైనవి మహిళల అభ్యున్నతి కోసం చంద్రబాబు కుప్పానికి తీసుకొచ్చారని చెప్పారు. భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా డ్వాక్రా మహిళలు ఎదగాలి. రమాదేవి చెప్పినట్లుగా 14 ఎకరాల్లో మౌలిక సదుపాయాలు మహిళలకు ఉపయోగపడతాయి. ఈ ప్రాసెసింగ్లో ఈ ట్రైనింగ్ ప్రాజెక్టు అనేదాన్ని రమాదేవి ముందుకు తీసుకెళ్తున్నారు. ఇందులో మీరు శిక్షణ పొందిన తరువాత మీకు దేనిపై ఆసక్తి ఉందో తెలిపితే వారు మీకు అందులో శిక్షణ ఇస్తారు. దీనిపై ఏకాగ్రత కనబరచాలి. అన్నీ చంద్రబాబుగారో, ఇతరులో చూసుకుంటారని మీరు అనుకోకూడదు. మీకు కూడా ఆసక్తి ఉండాలి. నాకు ఇది అవసరం, నేను ఈ పని చేయగలను అని మీరు అనుకోవాలి. ఏదో శిక్షణ తీసుకుంటున్నామంటే తీసుకుంటున్నామనే భావన మీలో కలగకూడదు. ఇందులో చిత్తశుద్ధి ఉండాలి.అపుడేఅది పెద్ద ప్రాజెక్టుగా తయారౌతుందన్నారు. మహిళల్లో ఆసక్తి పెరగాలి, మీలో స్ఫూర్తి రావాలి, మీలో స్ఫూర్తి వస్తేనే మహిళలు ముందుకు వెళ్లగలరు. ట్రైనింగ్ ఇచ్చినా మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుంది. స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ద్వారా మన గోల్స్ ను చేరుకోవడానికి జీవస్ అనసూయ డెయిరీ ప్రాడెక్ట్స్ వంటివి అనేకం వచ్చాయి. ఇంకా రావాలని ఆకాంక్షించారు. ఎటువంటి పరిస్థితుల్లో మీరు డ్రాప్ అవుట్ అవ్వకూడదు. కష్టాలను ఫేస్ చేయాలి. ఫ్యామిలీలో, బిజినెస్ లో అనేక సమస్యలు ఎదురౌతుంటాయి, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. గృహిణిగా ఉండిపోవాలనే భావన వీడాలి. ఆ కాలం వేరు, ప్రస్తుత పరిస్థితులు వేరు. నేటి యుగంలో మహిళలు కూడా బాగా చదువుకొని ఉద్యోగాలు చేస్తూ వారి కాళ్ల మీద వారు బతుకుతున్నారు. ధైర్యంగా పని మొదలుపెట్టాలిగానీ విజయం తప్పక వరిస్తుంది అని అన్నారు. ఈ సందర్బంగా మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం కేటాయించిన స్థలాలను నారా భువనేశ్వరి పంపిణీ చేశారు. అనంతరం మల్లప్పకొండపై కార్తీక దీపోత్సవంలో పాల్గొన్నారు. శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కాలక్రమంలో ఆమెతో పాటు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీ ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పిఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో ఛైర్మన్ వి జి ప్రతాప్, ఏఎంసీ ఛైర్మన్ జిఎం రాజు, ఫ్లోర్ లీడర్ జిమ్ దాము కుప్పం నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు జాకీర్, నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రదానం కార్య దర్శులు, పార్టీ అనుబంధ వర్గాల సభ్యులు, సీనియర్ టీడీపీ నేతలు పి గోపీనాథ్, సత్యేంద్ర శేఖర్, డాక్టర్ వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జులు కన్నన్, ఏపివివిపి ఆసుపత్రి వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి భారీ అడుగు

- జిల్లాలో 1,54,908 మంది రైతుల ఖాతాల్లో రూ.104.15 కోట్లు జమ
- అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 2 వ విడతను ప్రారంభించిన కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ
- పెళ్లకూరు దిగువ చావలి గ్రామంలో వరినాట్లలో పాల్గొన్న కలెక్టర్ - ఎమ్మెల్యే







**నాయుడుపేట - సూర్యా వాస్తవం, నవంబర్ 19:** రైతు అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ స్పష్టంచేశారు. నాయుడుపేట శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన రెండవ విడత అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నగదు జమ కార్యక్రమంలో మొత్తం 1,54,908 మంది రైతు కుటుంబాలకు రూ.7,000 చొప్పున రూ.104.15 కోట్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమలి చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల కలయికతో రూ.20 వేల ఆర్థిక సాయం కలెక్టర్ మాట్లాడుతూ పీఎం కిసాన్ కింద రూ.6,000, అన్నదాత సుఖీభవ కింద రూ.14,000 కలిపి మొత్తం రూ.20,000 రూపాయలు మూడు విడతల్లో ప్రతి రైతు కుటుంబానికి జమ చేసే కార్యక్రమాన్నిలి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. 1 వ విడతగాలి 2025 ఆగష్టులోనే రూ.7,000 జమ చేశారు. 2 వ విడతగాలి ఈరోజు మరో రూ.7,000 జమ చేసి మొత్తం రూ.104.15 కోట్లు రైతులకు చేరేలా చేశారు. 3 వ విడత రూ.6,000లి సంక్రాంతి తర్వాత జమ చేస్తామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని, తిరుపతి జిల్లాలో రెండు విడతల కలిపి రూ.211 కోట్లులి రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రైతుల కోసం యూరియా సమృద్ధిగా - 20 వేల మెట్రిక్ టన్నుల లక్ష్యం జిల్లాలో యూరియా కొరత ఎక్కడా ఉండదని కలెక్టర్ హామీ ఇచ్చారు. మొత్తం లక్ష్యం: 20,000 మెట్రిక్ టన్నులు, ఇప్పటివరకు పంపిణీ: 12,500 మీ.లి, మిగిలిన 7,500 వీ.ు.లి రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ షాపుల్లో అందుబాటులో ఉన్నాయి. రైతులు భవిష్యత్తు అవసరాల కోసం యూరియాను నిల్వ చేసుకోవాలనే ఆందోళన అవసరం లేదు. ప్రభుత్వం ప్రతి రెండు వారాలకు సరఫరా చేస్తోంది" అని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

**డ్రోన్ పిచికారీ - రైతులకు భారీ లాభం :** కలెక్టర్ మాట్లాడుతూ మందుల పిచికారీ కోసం సంప్రదాయరీతిలో రోజుకు 600 - 800 రూపాయలు ఖర్చవుతుందని, డ్రోన్లతో చేస్తే ఎకరాకు కేవలం రూ.350 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని చెప్పారు. రోజుకు డ్రోన్లతో 30 ఎకరాలు పిచికారీ చేయవచ్చని వివరించారు. రైతుల ఆరోగ్యానికి హాని లేకుండా, సమయాన్ని ఆదా చేస్తూ, ఖర్చును తగ్గించే ఉత్తమ పద్ధతి డ్రోన్ టెక్నాలజీ" అని అన్నారు. జిల్లాలోనే అత్యధికంగా డ్రోన్ల పంపిణీ జరిపినది తిరుపతి జిల్లానే అని గర్వంగా పేర్కొన్నారు. చెరువులు నిండుగా - రెండు పంటలు పండించేందుకు అనుకూలం. గత రెండేళ్లుగా జిల్లా వ్యాప్తంగా సమృద్ధిగా వర్షపాతం నమోదైందని, చెరువులు, కాల్వలు నీటితో నిండిపోయాయని తెలిపారు. కండలేరు, చెరువులు తదుపరి సంవత్సరానికి సరిపడా నీటితో ఉన్నాయి. రెండు పంటలు విస్తృతంగా పండించవచ్చు" అని రైతులకు హామీ ఇచ్చారు. వరి నాట్లు రైతులతో భూమిలో అడుగుపెట్టిన కలెక్టర్ - ఎమ్మెల్యే. పెళ్లకూరు దిగువ చావలి గ్రామంలో వరినాట్లు - ప్రజల్లో విశేష స్పందన. అన్నదాత సుఖీభవ కార్యక్రమం అనంతరం కలెక్టర్ డా. వెంకటేశ్వర్, ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ పెళ్లకూరు మండలం లిదిగువ చావలి గ్రామంలో రైతులతో కలిసి ఎన్.ఆర్.ఆర్ - 15048 రకం వరి నాట్లులి వేశారు. కలెక్టర్, ఎమ్మెల్యే పొలంలోకి ప్రవేశించి వరి మొక్కలు నాటుతుండగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇది కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా మారింది. రైతుల సాగు విధానాలు, ఖర్చులు, ఎరువుల లభ్యత, పంట సమస్యలు తదితర అంశాలపై కలెక్టర్ ప్రత్యక్షంగా రైతులతో వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఆర్డీవో కిరణ్మయి, అగ్రికల్చర్ జేడీ ప్రసాదరావు, నాయుడుపేట అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, సూళ్లూరుపేట అగ్రికల్చర్ కమిటీ చైర్మన్ రమేష్, వివిధ రైతు సంఘాల నాయకులు, తహసిల్దార్లు, అధికారులు, వీఏవోలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా చంద్రబాబు పాలన

- రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడంలో సహకార సంఘ ఛైర్మన్ చొరవ చూపాలి
- ఎన్నికలకు చేసిన హామీలన్ని నెరవేరుస్తున్నాం సూపర్ సిక్స్, సూపర్ హిట్
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు - సూర్య వాస్తవం, నవంబర్ 19:** కూటమి అధికారంలోనికి వచ్చిన 18 నెలల్లో గ్రామాల రూపు రేఖలు మారాయన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కొడవలూరు మండలం గండవరం గ్రామంలో 50 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్లు, డ్రైన్లు తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం శ్రీ ఉదయకాళేశ్వర ఆలయ కమిటి మరియు గండవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యక్రమాలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ ఒ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేశారు. వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి దాతృత్వంతో నిర్వహించిన బాలికలకు సైకిళ్ళ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె ఆలం మాలకొండయ్య నేతృత్వంలోని ఆలయ పాలకమండలికి దిశా నిర్దేశం చేస్తూ ఆలయ ఎంతో విశిష్టత కలిగిన శ్రీ ఉదయకాళేశ్వర స్వామి వారికి సేవ చేసే అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతంగా అభివర్ణించారు. ఆలయ పవిత్రతను కాపాడాలని ఆలయ ఛైర్మెన్ , కమిటీ సభ్యులకు హితోపదేశం చేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో వేమిరెడ్డి సిద్దార్థ రెడ్డి గండవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఛైర్మెన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. సిద్దార్థరెడ్డిని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునాదుల్లాంటివని వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. సహకార సంఘం ద్వారా రైతులకు రుణ సదుపాయాలతో విత్తనాలు, ఎరువుల సరఫరా చేసి వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసి అన్నదాతల ఆదుకునే బాధ్యత సహకార సంఘాల పై వుందన్నారు. అనుభవజ్ఞుల సలహాలు తీసుకొని రైతులకు అండగా వుంటూ పదవికి వన్నె తేవాలని సిద్దార్థ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో కొడవలూరు మండల వైసిపి యువత అధ్యక్షులు రామిరెడ్డి రాజేష్ కుమార్ రెడ్డి గారితో కలిసి పెద్ద సంఖ్యలో యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపి నుంచి టిడిపిలో చేరిన యువకులకు కండువాలు కప్పిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వారిని పార్టీలోనికి ఆహ్వానించారు. పాత కొత్త నాయకులు సమన్వయంతో పని చేసి టిడిపి బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దారు స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారావు, కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, సీనియర్ టిడిపి నాయకులు జివిఎన్ శేఖర్ రెడ్డి, నీటి సంఘ అధ్యక్షులు కంచి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దుర్మార్గ చర్య

- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

**నెల్లూరు - సూర్య వాస్తవం, నవంబర్ 19:** మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ముందు చూపుతో పేదలకు విద్య వైద్యం సదుపాయాలు అందాలని ఉద్దేశంతో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 17 మెడికల్ కాలేజీ లను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించాలని తలచడం ఎంతో ముందు చూపుతో తీసుకున్న చర్య అని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం, వైద్య విద్యను అందరికీ అందుబాటులో ఉంచాలని సదుద్దేశంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీ లను తీసుకువచ్చారు అందులో ఐదు మెడికల్ కాలేజీల్లో తాను అధికారంలో ఉండగానే పూర్తి చేసి క్లాసులు కూడా ప్రారంభించారు. మరో ఏడు మెడికల్ కాలేజీలు దాదాపు పూర్తయి ప్రారంభ దశలో ఉండగా ఎన్నికలు రావడం అధికార మార్పిడి జరగడంతో ప్రభుత్వంలోకి వచ్చిన చంద్రబాబు ఇప్పటికే దాదాపు 60 % పైన పూర్తయిన మెడికల్ కాలేజీలను




పీపీపీ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూడడం దారుణమని అన్నారు. అధికారం మారినంత మాత్రాన ప్రభుత్వ విధానాలు మారకూడదని ప్రజాప్రయోగ కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు ఆలపాక శ్రీనివాసులు , పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి, కలువాయి జడ్పిటిసి అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి సభ్యులు మందల వెంకట శేషయ్య , జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీ లు, ఎంపీటీసీలు, సర్పంచులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అంబరాన్ని అంటిన సాంస్కృతిక సంబరాలు



**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం, నవంబర్ 19:** శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 23 వరకు వివిధ కళా సంస్థల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. రెండు రోజుల నుండి వివిధ కళా సంస్థల ఆధ్వర్యంలో ప్రదర్శనలు జరిగాయి. మూడవరోజు బుధవారం సాయంత్రం అనంతపురం నకు చెందిన శ్రీ నిత్య కళానిలయం శ్రీమతి సంధ్యా మూర్తి కళా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సాంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చంద్రహాసిని, ప్రణవ, బబిత, నిఖిత, వేదన్విత, దీక్షిత, హర్షవర్ణ తదితర చిన్నారుల బృందం చేసిన కూచిపూడి భరతనాట్యం, శివపాదం, అన్నమయ్య కీర్తనలు, తరిగొండ, వెంగమాంబ కీర్తన, థీల్లన తదితర నృత్య నాట్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా పర్యాటకశాఖ అధికారి నరసయ్య మాట్లాడుతూ భావితరాలు మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకల నిర్వహణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రధాన భూమిక పోషించిందని దేశ విదేశాల నుంచి వస్తున్న సాయి భక్త జనులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఎ డిపిఎం రామ్మోహన్, నృత్య కళాకారులు, శిల్పారామం ఏవో ఖాదర్ వలీ, సాయి భక్త జనులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ నాయకుడు రవిని పరామర్శించిన జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి



**గుంతకల్లు - సూర్య వాస్తవం, నవంబర్ 19:** గుంతకల్లు మండలం కొంగనపల్లి గ్రామం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి కర్నూల్ కిమ్స్ సవేరా హాస్పిటల్‌లో హార్ట్ బైపాస్ సర్జరీ చేయించుకొని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి రవి స్వగృహంకు వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎల్లవేళల పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పాల్గొన్నారు.

## పచ్చదనం - పరిశుభ్రతపై శిక్షణ తరగతులు



**కనేకల్ - సూర్య వాస్తవం, నవంబర్ 19 :** కనేకల్ లో నీ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నవంబర్ నెల 18, 19, 21 తేది ల లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది అని ఎంపీడీవో తెలియజేశారు. ఈ శిక్షణలో భాగంగా రెండవ రోజు శిక్షణ తరగతులకు మండలం లోని అన్ని గ్రామాల నుండి పొదుపు సంఘాల మహిళలు - 2, వివో సంఘాల లీడర్లు - 2 చొప్పున పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంపై శిక్షణ తరగతులకు హాజరైనారు మరియు సదరు కార్యక్రమంలో అన్ని గ్రామాల యందు పరిశుభ్రత మరియు పచ్చదనం కార్యక్రమం పై అందరూ శ్రద్ధ పెట్టి గ్రామాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూడాలని అన్ని గ్రామాల ప్రజలు దీనిపై దృష్టి పెట్టి ప్రతి ఇంట్లో తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి మీ గ్రామంలో మీవీధులకు వచ్చే గ్రీన్ అంబాసిడర్ లకు చెత్త ను ఇచ్చే విధంగా చూడాలని కనేకల్ ఎంపీడీవో విజయ సింహా రెడ్డి ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలోఎంపిడిఓ వి.విజయ సింహా రెడ్డి, ఏపిఎం ఆంజనేయులు, అన్ని గ్రామాల నుండి పొదుపు సంఘాల మహిళలు, వివో లీడర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పిల్లలపై లైంగిక దాడుల

# నిరోధంపై మండల స్థాయి శిక్షణ




**గుత్తి – సూర్య వాస్తవం, నవంబర్ 19:** గుత్తి ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య కుటుం బ సంక్షేమ కమిషనర్,జారీ చేసిన ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ అనుమతి,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఈ.బి.దేవి ఆధ్వర్యం,ఆర్బీఎస్కే ఎన్‌సీడీ కార్యక్రమపు అధికారి డాక్టర్ జి.నారాయణస్వామి పర్య వేక్షణలో గుత్తి మున్సిపల్ ఆఫీసులో పిల్లలపై లైంగిక దాడుల నిరోధం (సీఎస్ఎ) పై మండల స్థాయి అర్ధదిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణను డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంట ర్వెన్షన్ సెంటర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్కి చెందిన పిల్లల మనోవైద్య నిపుణులు, బెంగళూరు లోని జాతీయ మానసిక ఆరోగ్య నిపుణుల సంస్థలో శిక్షణ పొందిన ముఖ్య బోధకులు డాక్టర్ సుందరరావు సిరిగిరి నిర్వహించారు. పిల్లలపై జరిగే లైంగిక దాడుల గుర్తింపు, నివారణ, తక్షణ స్పందన, చట్టపరమైన విధానా లు,మరియు బాధిత పిల్లల సంరక్షణలో ప్రతి శాఖా అధికారుల పా త్రల గురించి చాలా వివరంగా, అవగాహన కలిగించే విధంగా కళ్ళకి కట్టినట్టుగా ప్రదర్శనా చిత్రాలతో శిక్షణ అందించారు. గుత్తి, గుంతకల్,

బేతపల్లి, పెద్దవడుగూరు, క్రిష్టి పాడు, ఎద్దులపల్లి, నాగసముద్రం, వజ్రకరూరు మండలాలకు చెందిన అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ మేనేజర్ రాంబాబు, డి. పి.ఓ నరేష్, మున్సిపల్ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొన్నారు. పిల్లలను రక్షించడంలో ప్రతి శాఖ ప్రతి అధికారి సమన్వయంతో పనిచే యడం అత్యంత అవసరమని, అందరూ కలిసి పనిచేసినప్పుడే పిల్లలపై లైంగిక దాడులను పూర్తిగా అరికట్టగలమని ఈ శిక్షణలో వివరించారు. అధికారులు ఆసక్తిగా పాల్గొని తమ అనుభవాలు, సందేహాలను పంచుకున్నారు. ఈ విలువైన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన అన్ని శాఖల అధి కారులకు హృదయపూర్వక కృ తజ్ఞతలు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి స్థలం, ఏర్పాట్లు, అన్ని సౌ కర్యాలు అందించిన గుత్తి పట్టణ కమిషనర్ కార్యాలయ సిబ్బంది అందరికి మనఃపూర్వక ధన్య వాదాలు. పిల్లల భద్రత, రక్షణ, లైంగిక దాడుల నిరోధంలో ఈ సమిష్టి కృషి భవిష్యత్ తరాల కోసం మరింత సురక్షిత వాతావరణం సృష్టిస్తుందనే నమ్మకం వ్యక్తం చేయబడింది.

## పీఆర్‌డీ క్యాంప్‌లో

# సత్తా చాటిన వాలంటీర్లకు వీసీ అభినందన

**నెల్లూరు – సూర్య వాస్తవం, నవంబర్ 19:** వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ – రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంకి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.విశ్వవిద్యాలయంలో వాలంటీర్లను కలిసి మాట్లాడిన వీసీ, క్యాంప్‌లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలు, ప్రణాళికలు, అక్కడి వాతావరణం గురించి వారి అనుభవాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఇటువంటి ప్రతిష్టాత్మకమైన ప్రీ – రిపబ్లిక్ డే క్యాంపులు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాస్ఫూర్తి, ఐకమత్యం వంటి విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.జాతీయ స్థాయి క్యాంప్‌లో మన విశ్వవిద్యాలయ వాలంటీర్లు చొరవతో పాల్గొని తమ ప్రతిభను చాటడం గర్వకారణమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎన్ఎస్–ఎస్ కార్యకలాపాలను విస్తృత స్థాయిలో కొనసాగించేందుకు, విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ క్యాంప్‌లో పాల్గొన్న వాలంటీర్లలో కె. స్నేహ భవాని ( డీకే డబ్ల్యూ కళాశాల), బి.చంద్రిక (కృష్ణ చైతన్య కళాశాల), బి.యుగంధర్ రెడ్డి (విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కళాశాల) ఉన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కే. సునీత, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సి.హెచ్. విజయ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయశంకర్ తదితరులు వాలంటీర్లను అభినందించారు.




# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**రామచంద్రాపురం, సూర్య వాస్తవం, నవంబర్ 19:** రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకటమణి ప్రసాద్( నాని) అన్నారు. బుధవారం మండలంలోని రాయలచెరువు కట్టపై ఉన్న శ్రీ ముత్యాలమ్మ గుడి వద్ద అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నగదు జమ కార్యక్రమాన్ని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే పులివర్తి నానీలు జ్యోతి ప్రజ్వలన చేసి అటహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో 26, 0062 మంది రైతులకు రూ. 17,61,20000 రూపాయల నగదును రైతుల ఖాతాకు జమ చేసామన్నారు.




రాష్ట్రంలో కోటమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ గా అమలు చేశామన్నారు . రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నా మన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా.... ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ.... ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ వెన్ను దన్నుగా కూటమి ప్రభుత్వం నిలచి రైతులను ఆదుకుంటున్నదని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు ప్రభుత్వం సకాలంలో ఎరువులను రైతు సేవా కేంద్రాల ద్వారా అందజేస్తున్నదని పేర్కొన్నారు. రాయలచెరువు అభివృద్ధికి రూ. 154 కోట్ల రూపాయల అంచనాలను సిద్ధం చేశామని, త్వరలో ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయ సాగుపట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు.

## అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం



**కుప్పం – సూర్య వాస్తవం, నవంబర్ 19:** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఏఎంసి అధ్యక్షుడు జిఎం రాజు అన్నారు.బుధ వారం అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులను ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ పరిధిలోని అన్నదాతలతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు జి. మునిరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలసి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పి కేయం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, టిటిడి పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కి నిదర్శనమే ఈ అన్నదాత సుఖీభవ పథకం అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాల్లోకి ప్రభుత్వం నిధులను జిమ్ చేస్తోందని తెలిపారు. పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ దేశంలో అత్యధిక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, రెస్కో చైర్మన్ ప్రతాప్, కడ అడ్వైజరి కమిటీ సభ్యులు రాజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జిలు కన్నన్, మారుపల్లి శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, సీనియర్ నాయకులు కృష్ణదాసనపల్లి మహేంద్ర, తదితర టిడిపి నాయకులతో పాటు అన్నదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రమాద బాధితులకు అండగా జనసేన

### - వెంటనే చేరుకుని సహాయం అందించిన ఉయ్యాల ప్రవీణ్



**సూళ్లూరుపేట – సూర్యా వాస్తవం, నవంబర్ 19:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన జనసేన క్రియాశీలక సభ్యుడు బందిలి ప్రభాకర్ కుటుంబానికి నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఆర్థికంగా అండగా నిలిచారు. కేసీఎన్ గుంటలో నివసిస్తున్న ప్రభాకర్ ఇంట్లో బుధవారం అర్ధరాత్రి ఈ జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటి సామగ్రి, నగదు, సుమారు 15 సవర్ల బంగారు నగలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే ఉయ్యాల ప్రవీణ్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రభావిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సాయంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రమాద పరిస్థితులు, నష్టం గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ, "ఈ ఘటనను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గారి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ పరంగా బాధితులకు అన్ని విధాల సహాయం అందించేలా కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మేకపోతుల సుభాషిణి, పనబాక మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అమృత సరళ జన్మదిన వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



**నాయుడుపేట – సూర్యా వాస్తవం, నవంబర్ 19:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాతృమూర్తి, భీమవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నెలవల అమృత సరళ జన్మదిన వేడుకలు నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ పాల్గొని అమృత సరళకు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. అనంతరం ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలవల అమృత సరళ నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in




## స్వమిత్వ సర్వేను వినియోగించుకొని హక్కు పత్రాలు పొందండి

**- ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి**



**నాయుడుపేట - సూర్యా వాస్తవం, నవంబర్ 19:** స్వమిత్వ సర్వే ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి సూచించారు. బుధవారం పూడేరూ సచివాలయంలో నిర్వహించిన స్వమిత్వా గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ కంటాలలో ఇళ్లను నిర్మించుకున్న వారికి రెవెన్యూ అధికారులు ఇంటింటికీ సర్వే నిర్వహించి హక్కు పత్రాలు అందజేయనున్నట్లు ధనలక్ష్మి తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు రెవెన్యూ అధికారులకు సహకరించి, తమ వివరాలను ఖచ్చితంగా అందజేసి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూడేరూ సర్పంచ్ శాంతమ్మ, సచివాలయ సెక్రటరీ శేఖర్, మండల సర్వేయర్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ 108 వ జయంతి వేడుకలు



**కుప్పం - సూర్య వాస్తవం, నవంబర్ 19:** దివంగత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా కుప్పం కాంగ్రెస్ పార్టీ నేతలు ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశ ఉక్కు మహిళ దివంగత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతిని కుప్పం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె భారతదేశాన్ని చేసినటువంటి సేవలను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకున్నారు. భారతదేశానికి మహిళా ప్రధానిగా ఆమె చేసినటువంటి సేవలు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునుస్వామి నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇర్ఫాన్ బాషా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సుందర మూర్తి, యువజన కాంగ్రెస్ నాయకుడు వేలు, కర్లగట్ట ముని రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి, మండల మహిళా సమైక్యలో మండల సభ్యురాలు మబ్బికి సంతాప సభ



**గుత్తి - సూర్య వాస్తవం, నవంబర్ 19:** గుత్తి పట్టణంలో సిపిఐ కాలనీకి చెందిన సీపీఐ,గుత్తి మండల మ హిళా సభ్యురాలు మాబ్బి మొన్న అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ రోజు అనంతపురం జి ల్లా,సిపిఐ పార్టీ ఆఫీస్ లో మబ్బికి సంతాప సభ, నివాళులు అర్పించడం జరిగింది. ఈ కా ర్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పద్మావతమ్మ,అనం తపురం జిల్లా ఇంచార్జ్ పార్వతి, మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి మహమదా, హాజీబీ, లక్ష్మీదేవి. మహిళలు పాల్గొనడం జరిగింది.

## భీమవరం గ్రామ సర్పంచ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రామ ఉప సర్పంచ్



**నాయుడుపేట - సూర్యా వాస్తవం, నవంబర్ 19:** భీమవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నెలవల అమృత సరళమ్మ జన్మదిన వేడుకలు నాయుడుపేటలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయుడుపేట మండల ఏఎంసీ డైరెక్టర్, భీమవరం గ్రామ ఉప సర్పంచ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోనుబాబు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎస్సీ సెల్ నాయుడుపేట సిటీ ప్రెసిడెంట్ గోను నవీన్ కుమార్, అల్లం దీపిక కలిసి అమృత సరళమ్మను మర్యాదపూర్వకంగా కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారి తరపున అమృత సరళమ్మకు శాలువా కప్పి సన్మానం చేయగా, గ్రామాభివృద్ధిలో ఆమె చేస్తున్న సేవలను ప్రశంసించారు. నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.

## సంస్కృతి, సంప్రదాయాలు మన వారసత్వంను

# కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**- హెరిటేజ్ వాక్ కోసం చరిత్రక స్థలం ఒక ప్రత్యేక ఘట్టం**

**- డిస్కవరీ అనంతపురం అనిల్ కుమార్**






**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, నవంబర్ 19:** తరతరాలుగా మన పూర్వీకుల నుండి వస్తున్న సంస్కృతి, సంప్రాదాయాలు, మన వారసత్వంను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ వారసత్వ వారోత్సవాలు -2025లో భాగంగా హెరిటేజ్ వాక్ ను నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్, డిస్కవరీ అనంతపురం అనిల్ కుమార్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ.... హెరిటేజ్ వాక్ మార్గంలో వారసత్వ నడక మార్గములోని కలెక్టరేట్, విక్టోరియా హాస్పిటల్, ఆర్ట్స్ కాలేజ్, జైల్, టవర్ క్లాక్, పీస్ మెమోరియల్ హాల్ మరియు పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శన శాల మార్గాన్ని సందర్శించడం అభినందనీయమన్నారు. వృత్తి, ఉద్యోగ పని ఒత్తిడి నుండి శారీరకంగాను, మానసికంగాను ఉపశమనం పొందేందుకు, ఆరోగ్యవంతమైన జీవతం గడపాలంటే మన నిత్య జీవితము కోసం తగిన సమయం కేటాయించాలని పేర్కొన్నారు. అనంతపురము నగర మధ్య భాగాన ఉన్న పాత జైల్ 1882 సంవత్సరంలో ప్రారంభం కాగా, ఇది బ్రిటిష్ కాలపు కారాగార నిర్మాణ శైలికి ప్రతిబింబంగానూ, భారత స్వతంత్ర్య పోరాట కాలంలో రాయలసీమ స్వతంత్ర్య నిర్బంధ కేంద్రంగా ప్రాచుర్యం పొందిన ఈ జైల్ మన దేశ స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కొన్ని సంవత్సరాల తరువాత మూసివేయబడింది. అయితే హీనమైన స్థితిలో ఉన్న ఈ కట్టడమును 143 సంవత్సరాల తరువాత జిల్లా కలెక్టర్ వారు ప్రజల సందర్శన కొరకు పునరుద్ధరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి మరియు డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో ఈ జైల్ ను తీర్చిదిద్దారు. ఈ హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ చారిత్రక కట్టడాల గురించి ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ రమేష్ నారాయణ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనల శాలల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యం.స్వామి నాయక్, జిల్లా పర్యాటక శాఖాధికారి జయకుమార్ బాబు, డిఈఓ ప్రసాద్ బాబు, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ డి.పావని, డీఆర్డీఏ పిడి శైలజ, ఇంటాక్ కన్వీనర్ రామకుమార్ మరియు సభ్యులు, అధ్యాపకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రిస్కు తీసుకున్నప్పుడే ఫలితం గొప్పగా ఉంటుంది

**- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**- అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 2 వ విడత చెక్కుల పంపిణీ**




**కణేకల్ - సూర్య వాస్తవం, నవంబర్ 19 :** విత్తు నుండి విక్రయం వరకు ప్రతి అడుగులోనూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కనేకల్లు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండవ విడుదల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల పట్ల ఎంతో బాధ్యతగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడంలో చంద్రబాబు పాలన అనుభవం, పాలనదక్షత ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఉజ్వల భవిష్యత్తు దిశగా రాష్ట్రాన్ని ఆయన ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ప్రజల కోసం, వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. పాలన పగ్గాలు చేపట్టిన ఒకటిన్నర ఏడాదిలో ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమేనన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక చేయూత అందిస్తూ వారిని వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తూ వస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ రెండవ విడత కింద రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 42533 మంది రైతులకు రూ.28.97 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్న ప్రజా సమస్యల పరిష్కారంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. రిస్కు తీసుకున్నప్పుడే ఫలితం గొప్పగా ఉంటుందని పలు సందర్భాల్లో చంద్రబాబు నాయుడు నిరూపిస్తూ వస్తున్నారన్నారు.

భారీ వరదలకు తుంగభద్ర ప్రాజెక్టు గేటు వరదల్లో కొట్టుకుపోయిన సందర్భంలో అందరిలో ఆందోళన నెలకొందన్నారు. అనుభవమున్న నిపుణులను పంపించి ఎంతో చాకచక్యంగా ఆయన సమస్యను సరిదిద్దారన్నారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య తలెత్తిన సందర్భంలో తనకున్న పాలన అనుభవంతో తక్కువ సమయంలోనే రాష్ట్రంలో సమస్యను చక్కదిద్దారన్నారు. ఉన్నతాధికారులు, మంత్రుల వెంట పడి రాయదుర్గం నియోజకవర్గానికి అధిక శాతం యూరియా తీసుకురావడంలో తాను కూడా సఫలీకృతమైనట్లు వెల్లడించారు. వ్యవసాయాన్నీ లాభసాటిగా మార్చేందుకు, కష్టాన్ని నమ్ముకున్న రైతులు నష్టపోకూడదన్న ఉద్దేశంతో ఆర్థిక చేయూత అందిస్తూ ప్రోత్సహిస్తూ వస్తోందన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్బుగా చేసే ప్రయత్నం మొగ్గ తోడుగుతోందన్నారు. పండ్ల తోటలను భారీ ఎత్తున ప్రోత్సహించి రైతులను ముందుకు నడిపించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందన్నారు. రాయదుర్గం ప్రాంతంలో ఎప్పటి నుంచో వివిధ రకాల పండ్ల తోటలు రైతులు సాగు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి మరింత సహాయ సహకారాన్ని తీసుకొని ఈ ప్రాంతాన్ని ఉద్యాన పంటలకు ప్రసిద్ధి కేంద్రంగా మార్చుడానికి ప్రయత్నం చేస్తానని

ఎమ్మెల్యే కాలవ హామీ ఇచ్చారు. ఈసారి డిసెంబర్ లోనే వరి విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయించి ప్రభుత్వం తరఫున కనీసం మద్దతు ధరపై ధాన్యాన్ని కొనుగోలు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏ.వన్నారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, మాజీ కన్వీనర్ లాలేప్ప, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, రమేష్, రైస్ మిల్ చంద్ర, ఎస్.కె మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854